ప్రజాశక్తి

మంగళవారం 15 ఏప్రిల్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన పునరుద్ధరణ

- రెసిడెన్షియల్ స్కూళ్లు పెంపు
- తాడికొండ, పొన్నేకల్లుకు తాగునీటి ఎద్దడితీరుస్తాం
- మార్గదర్శకులు, బంగారు కుటుంబాలతో సిఎం ముఖాముఖి
- దళితుల కోసం యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్
- అంబేద్కర్ జయంతి, పి4 సాధికారిక సభలో సిఎం చంద్రబాబు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని త్వరలో పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తాడికొండ మండలం పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకలు, పి4 సాధికారిక సభలో ఆయన ప్రసంగించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గత పాలకులు కక్షపూరితంగా అమరావతిని నాశనం చేశారని, ప్రజల ఆశీస్సులతో ప్రపంచంలోనే మేటి నగరంగా అమరావతిని తీర్చిదుద్దుతామని అన్నారు. రాజధానిలో రైతులకు, వ్యవసాయ కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ ద్వారా ఎస్‌సి,ఎస్‌టిల సంక్షేమానికి రూ.20,221 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. ఎస్‌సి, ఎస్‌టిలకు విద్యుత్ ఛార్జిల భారం నుంచి బయటపడేశందుకు వీలుగా వారికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1,241 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో 2 లక్షల 35 వేల 600 మంది విద్యార్థులున్నారు. వారికి రూ.1,331 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 21 లక్షల పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని, వారి కోసం 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మీ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ పెట్టి కరెంటు ఉత్పత్తి చేసి 200 యూనిట్లు వాడుకుని మిగిలింది ప్రభుత్వానికి ఇస్తే రూ.యునిట్ కు 2.09 పైసలు ఇస్తాంమని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇల్లు కట్టుకునేందుకు 50 వేలు అదనంగా డబ్బు ఇస్తామన్నారు. పి4పై తెలియని వారు ఎదో మాట్లాడుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ధనికులు పేదలను ఆదుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నారని దీనికి ఏదోదో మాట్లాడుతూ విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

ఇదిలా ఉండగా ప్రజావేదిక సభలో మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలకు ఎంపికైన వారి సమస్యలు విన్నారు. కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శులను సన్మానించారు. పొన్నెకల్లులో ప్రజల ఆదాయం పెరిగేందుకు కార్యాచరణ రూపొందిస్తామని, ఈ గ్రామంలో 369 పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు 11 మంది ముందుకు వచ్చారని చెప్పారు. అంతకుముందు గ్రామంలోని పేదల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు. వారితో కలిసి టీ తాగారు. కొంత మంది తక్షణం సాయం అందించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ తేజను ఆదేశించారు. నవీన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో అభివద్ధి మరమ్మతులకు 31 పనులకు పీఎం ఏజెఏవై, డీఎంఎఫ్ నిధులు రూ.102.27 కోట్ల అంచనాలతో శంకుస్థాపన శిలాఫలకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాల చిత్రకళా ప్రదర్శనను పరిశీలించి, చిత్రకారుడు కత్తి బాలకోటేశ్వరరావును అభినందించారు. జిల్లాలోని 82 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఎస్సీ కార్పోరేషన్ ఉన్నతి పథకం ద్వారా అందించిన ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి వ్యాపారాల ఫొటో ప్రదర్శనను పరిశీలించారు. తెనాలి బుర్రిపాలెంకు చెందిన పునుగుపాటి హెవీలా ఎస్సీ కార్పోరేషన్ రుణ సహాయం ద్వారా కోనుగోలు చేసిన ఫొటో స్టూడియో పరికరాలను

▶ 2లో



నరసరావుపేటలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బాబూరావు, కృష్ణయ్య తదితరులు

వివక్షను అంతం చేయడమే అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, గుంటూరు

ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు దూసుకెళ్తుంటే ఇండియా మాత్రం మాత్రం కుల, మత వివక్షలో కూరుకుపోతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి హెచ్.బాబూరావు అన్నారు. కుల వివక్షను అంతం చేయకుండా దేశ పురోగతి సాధ్యం కాదన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం పల్నాడు విజ్ఞాన కేంద్రంలో చిత్రపటానికి బాబూరావుతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పూలమాలలేసి నివాళు లర్పించారు. బాబూరావు మాట్లాడుతూ ఒకవైపు సామాజిక వివక్ష, మరోవైపు మైనారిటీలపై మత వివక్ష కొనసాగుతున్నాయని, ఇవి రాజ్యాంగ విరుద్ధ అంశాలని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తికి మూలమైన అంశాలకు, విలువలకు, సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి మోడీ తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలు విధానపరమైన అంశాలపై కాకుండా, కుల, మత అంశాల ఆధారంగానే రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

▶ 2లో



గుంటూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి తదితరులు

వక్ఫ్ సవరణ చట్టం రద్దు కోసం భారీ ర్యాలీ

2లో

పి4 పేరుతో బూటకపు కబుర్లు

చిత్తశుద్ధి ఉంటే పేదరికం నిర్మూలనను బాధ్యతగా తీసుకోవాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు

2లో

సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ వెంకటరత్నం మృతి



ప్రజాశక్తి - ఫిరంగిపురం : మండలంలోని 113 తాళ్లూరు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ రావిపాటి వెంకటరత్నం (87) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఆయుర్వేద వైద్య విద్యను అభ్యసించిన వెంకటరత్నం ఫిరంగిపురం మండలంలో తక్కెల్లపాడు, సిరంగిపాలెం, 113 తాల్లూరు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వైద్యసేవలు అందించేవారు. చిన్నప్పటి నుండి కమ్యూనిస్టు పార్టీ పట్ల ఎనలేని అభిమానం ఉన్న ఆయన అగ్రనేత పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శాలను, నీతి, నిజాయితీలను, నిరాడంబరతను, సేవాగుణాణ్ణి పాటించేవారు. ఈ ఆదర్శాలను కొనసాగిస్తూ ఆయన తన శరీరానీ అవయవదానంగా చేయాలని కుటుంబానికి చెప్పారు. సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా, సత్తెనపల్లి డివిజన్ కమిటీ సభ్యునిగానూ పని చేయిన ఆయన చివరి వరకూ సిపిఎం సిద్ధాంతాలు, విధానాలకు అంకితమై పనిచేసిన ఆయన ఎన్నో కష్టాలను ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగారు. ఎంతో క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. సిపిఎం కార్యకర్తలను సొంతవారిలా చూసుకునేవారు. వెంకటరత్నం ప్రజాశక్తి పత్రిక ఏజెంట్‌గానూ నిబద్ధతతో పనిచేశారు. పత్రికను మూడు గ్రామాల్లో సైకిల్‌పై వెళ్లి పాఠకులకు చేర్చేవారు. ఆయన మృతికి సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు ఆ జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఒక ప్రకటన జారీ చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ ఎ.లక్ష్మీశ్వరెడ్డి, వై.రాధాకృష్ణ సంతాపం ప్రకటించి వెంకటరత్నంతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

కుమార్తెపై తండ్రి అత్యాచారం

ప్రజాశక్తి - తెనాలి : కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కామంతో కళ్లు మూసుకుపోయి ప్రవర్తించాడు. కన్న కూతురినే చెరపట్టిన అమానవీయ ఘటన గుంటూరు జిల్లా తెనాలి మండలంలోని గుడివాడలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసుల వివరాల ప్రకారం.. గుడివాడ గ్రామానికి చెందిన వ్యక్తికి ఇద్దరు కుమార్తెలున్నారు. భార్యాభర్తల మధ్య స్వల్ప వివాదాలు, అతను వారంలో ఐదు రోజులు డ్యూటీకి వెళ్లి రెండు రోజులే ఇంట్లో ఉండాల్సిన పరిస్థితుల నేపథ్యంలో అతని భార్య తన పుట్టిల్లయిన దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరుకెల్లి ఇద్దరు కుమార్తెలతో ఉంటున్నారు. అయితే భర్త ఇంటికి వచ్చిన సమయంలో అప్పుడప్పుడు ఆమె కూడా వచ్చి వెళుతుంటారు. ఈ క్రమంలో ఆమె ఆదివారం పెద్ద కుమార్తెతో కలిసి గుడివాడ వచ్చారు. రాత్రి ఒకే గదిలో అందరూ నిద్రించారు. వేకువజామున కాలకత్యాలు తీర్చుకునేందుకు భార్య బయటకు వెళ్లగా, అతను తన కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సమయంలో ఇంట్లోకి వచ్చిన భార్య కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి అతనికి దేహశుద్ధి చేశారు. ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితునిపై సోమవారం పోక్సో నమోదు చేశారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, వైద్య పరీక్షల నివేదిక ఆధారంగా కేసులో సెక్షన్లు మార్పు చేసే అవకాశం ఉందని రూరల్ ఎస్ఐ ఆనంద్ చెప్పారు.

వివక్షను అంతం చేయడమే అంబేద్కర్‌కు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

నరసరావుపేట పట్టణం గడియార స్తంభం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి విజయ్‌కుమార్, పూలమాలలేసి నివాళు లర్పించారు. సిఐటియు నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అన్నారు. గుంటూరు నగరం లాడ్జిసెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలేయగా నేతాజి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేస్తూ కొన్ని రాజకీయ శక్తులు ఆయన ఆశయాలకు, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాయని విమర్శించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌కు నివాళి అర్పించటం అంటే సామాజిక న్యాయ, రాజ్యాంగ పరిరక్షణేనని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.చిష్టి, దండా లక్ష్మీనారాయణ, ఎల్.అరుణ, బి.లక్ష్మణరావు, బి.ముత్యాలరావు, నాయకులు బైరగాని శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు, మహ్మద్ అబ్దుల్ సలీం, గోనె లూథర్ పాల్, ఆది నికల్సన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన పునరుద్ధరణ



పరిశీలించారు. ఒక్కొరికి 50 కుటుంబాల నుంచి 100 కుటుంబాల వరకు దత్తత తీసుకోవాలని కోరారు. తాడికొండ, పొన్నెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని, ప్రత్యేక నిధుల ద్వారా ఈ రెండు పథకాలు పూర్తి చేస్తామన్నారు.

సభలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తాడికొండలో తాగునీటి ఎద్దడి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని, కొండ మల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఘాట్ రోడ్డు నిర్మించాలని, తాడికొండలో రహదారులు విస్తర్ణం వలన నష్టపోయిన భవన యజమానులకు టీడీఆర్ బాండ్లు ఇవ్వాలని, లాం వద్ద కొండవీటి వాగుపై గత ప్రభుత్వం రద్దు చేసిన బ్రిడ్జి నిర్మాణాన్ని తిరిగి మంజూరు చేయాలని, తాడికొండ నియోజకవర్గంలోని ప్రదాన గ్రామాలను కలుపుతూ రహదారిని నిర్మించాలని, ఫిరంగపురంలో కొండపై ఉన్న చర్చిని కొండవీటీ టూరిజం ప్యాకేజీలో అభివద్ధి చేయాలని, బండారు పల్లి మేజరు కెనాల్ లో పూడిక తీయాలని కోరారు. పొన్నెకల్లు గ్రామ ఎకనామిక్స్ రిపోర్టును రాబోవు సంవత్సరాలలో లక్ష్యాలను నిర్దేశుంచుకున్న వివరాలను పంచాయితీ కార్యదర్శి షేక్ మహమ్మద్ వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

పేదలతో ముఖాముఖి

బంగారు కుటుంబానికి ఎంపికైన లబ్ధిదారులు సరిగల నీలిమ నా భర్త చనిపోవడంతో ప్రస్తుతం పుట్టింట్లోనే ఉంటున్నాను. సొంత ఇల్లు లేదు, స్థలం లేదు. మా నాన్న విద్యుత్ పని చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నారు. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. నెలకు రూ.8 వేలకు కిరాణా షాపులో పని చేస్తున్నాను. పదవ తరగతి వరకు చదువుకున్నానని తెలిపారు. సిఎం జోక్యం చేసుకుంటూ ఈ కుటుంబానికి అండగా ఉండాలని మార్గదర్శకులుగా ఎంపిక అయిన డి.సూర్య ప్రకాశరావుకు సూచించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందించి నీలిమ కుమారుడు చెవిని బాగు చేయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

డిగ్రీ చదువుకున్నా ఉద్యోగం లేదు : గొడవర్తి స్వప్న

నాకు ఇద్దరు పిల్లలున్నారు. నాకు మా మామయ్య కట్టించిన ఇంట్లోనే నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నేను డిగ్రీ వరకూ చదువుకున్నాను. మాకు ఆస్తులు, పొలాలేమీ లేవు. నాకు ఉద్యోగం ఇవ్వాలని కోరుకుంటున్నాను. నా భర్త సెంట్రింగ్ వర్క్ చేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే పని ఉంటోంది. నా భర్తకు సెంట్రింగ్ సామగ్రిని సమకూర్చాలని కోరారు. పై డేటా సెంటర్ అధినేత మార్గదర్శకులు ముప్పనేని కల్యాణ్ మాట్లాడుతూ ఈ కుటుంబంతో గ్రామంలో 100 కుటుంబాలను దత్తత తీసుకుంటానని తెలిపారు.

50 కుటుంబాలకు చేయూతనిస్తాం

సిఎం చంద్రబాబు స్ఫూర్తితో పొన్నెకల్లులో 50 కుటుంబాలను దత్తత తీసుకుని వారికి చేయూతనిస్తానని శ్రీలతా పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్ అధినేత సూర్యప్రకాశ్ రావు తెలిపారు. సరిగల నీలిమకు ఉద్యోగం ఇస్తాం. ట్రైనింగ్ ఇచ్చి ఇల్లు, భోజనం వసతి కల్పించి మంచి జీతం ఇస్తాం. ఆమె ఇద్దరి పిల్లల చదవు బాధ్యతను తీసుకుని ప్రయోజకులు అయ్యే దాకా చూసుకుంటాం. పొన్నెకల్లులో 50 పేద కుటుంబాలు పైకి తీసుకొచ్చేలా చొరవ తీసుకుంటామని వివరించారు.

10 కుటుంబాలు దత్తతకు అంగీకారం

గుంటూరులోని కెకె స్పింటెక్స్ అధినేత కె.ప్రసాద్ మాట్లాడుతూ సిఎం సూచనలతో గ్రామంలో పి-4 అమలుకు కృషి చేస్తామని 10 కుటుంబాలను దత్తత తీసుకుని వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

అందరికి ఉచిత కంటి ఆపరేషన్లు :

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చేసేందుకు మేం ముందుకు వస్తామని, మా డాక్టర్స్ అందరం గుంటూరు బ్రాంచ్ తరపున 50 కుటుంబాలను దత్తత తీసుకుంటామని అందరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు.

విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన చంద్రబాబు

టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు.



వక్ఫ్ సవరణ చట్టం రద్దు కోసం భారీ ర్యాలీ

ప్రజాశక్తి - వినుకొండ : వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినుకొండ పట్టణంలో 2 వేల మందికిపైగా ముస్లిములు సోమవారం భారీ ర్యాలీ చేశారు. ప్రధాన వీధుల్లో సాగిన ర్యాలీలో ఆద్యంతం నినాదాలు చేశారు. శివయ్య స్తూపం వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. తమ మతపరమైన, సాంస్కృతిక పరమైన గుర్తింపును దెబ్బతీయొద్దని, రాజ్యాంగ విరుద్ధమైన ఈ సవరణ చట్టాలన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా సవరణ చట్టం ఉందని, దేశంలోని మైనారిటీల హక్కులకు దీర్ఘకాలిక ముప్పును కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలు భవిష్యత్తులో ఇతర వర్గాలకు విస్తరించే ప్రమాదం ఉందని చెప్పారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రాజ్యాంగాన్ని కాపాడాలని, వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎంహెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణం గడియార స్తంభ కూడలిలో బిఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు ప్రదర్శించారు. ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు షేక్. మస్తాన్‌వలి మాట్లాడారు. రసూల్ రఫీ, మాబు, కరీముల్లా, బడే బాబు, జిలాని గౌస్, కరీముల్లా రజాక్, ఖలీల్, సిపిఎం నాయకులు సిలార్ మసూద్, శివకుమారి, సిపిఐ నాయకులు కె.రాంబాబు, పిడిఎం నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

కార్యకర్తల ఆమోదంతోనే పదవులు

తాడికొండ కార్యకర్తల సమీక్షా సమావేశంలో చంద్రబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :వ ప్రజలు, కార్యకర్తల ఆమోదం ఉంటేనే ఏ నాయకుడికైనా సీట్లు, పదవులు ఇస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పొన్నెకల్లులో నియోజకవర్గ టిడిపి కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న కాలంలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటే పార్టీలో విశిష్ట గుర్తింపు ఉంటుందని సూచించారు. కార్యకర్తలకు దూరంగా ఉండే ఎలాంటి నాయకుడినైనా ఉపేక్షించేది లేదన్నారు. వచ్చే నెల నుంచే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా పథకాలు అమలు చేస్తామని తెలిపారు. వైసిపి ఫేక్ పార్టీ అని, వివేకానందరెడ్డిని హత్య చేసి నాపైకి నెట్టారని, పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వంపై బురదజల్లారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తే తాటతీస్తాం. సొంత పేపర్, ఛానల్ ఉందికదా అని ఏదిపడితే అది రాస్తాం, ప్రసారం చేస్తాం అంటే చూస్తూ ఊరుకోం అని అన్నారు. తాను తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్రాన్ని నిలబెట్టడం, ప్రజల ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండడం కోసమేనన్నారు. టిడిపి కార్యకర్తలు 2019-24 మధ్య ప్రాణాలను పణంగా పెట్టి నిలబడ్డారని, వారి కుటుంబాలకు అండగా నిలవాలని అన్నారు. మొన్నటి వరకు తాడికొండ నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని, ఇప్పుడు వేరొక స్థాయిలో నిలబడుతుందని చెప్పారు. నాయకులను కార్యకర్తలు ప్రజలు ఒప్పుకోకపోతే ఆ నాయకులను తన వద్దకు రానివ్వబోనన్నారు.

పి4 పేరుతో బూటకపు కబుర్లు

- **చిత్తశుద్ధి ఉంటే పేదరికం నిర్మూలనను బాధ్యతగా తీసుకోవాలి**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు**



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పి4 ద్వారా పేదరిక నిర్మూలన చేస్తామంటూ కూటమి ప్రభుత్వం బూటకపు కబుర్లు చెబుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షత వహించగా బాబూరావు మాట్లాడుతూ దానధర్మాలు చేయటాన్ని తాము తప్పుపట్టబోమని, అయితే పేదలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే పేదరిక నిర్మూలనను బాధ్యతగా చేపట్టాలని, దయాదాక్షిణ్యాల మీద కాదని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల హక్కని, ప్రజల సంపద ప్రజలకే దక్కాలని అన్నారు. సూపర్6 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు సౌకర్యం కల్పించాలన్నారు. కనీస వేతన సవరణ 20 ఏళ్ల క్రితం నుండి సవరించలేదని, పెరిగిన జీవన ప్రమాణాలు నిత్యావసర సరుకులు అనుగుణంగా వేతనాలు దక్కక కార్మికులు అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయడంతోపాటు వారిపై రాజకీయ వేధింపులు నివారించాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలకు ఆదాయాలు చూపించి పేదరిక నిర్మూలన చేయాలన్నారు. పంటలకు మద్దతు ధరలు కల్పించాలన్నారు. ఉద్యోగులకు పిఆర్‌సి ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఇవన్నీ వదిలేసి పి4 అంటూ మభ్యపెడుతున్నారని విమర్శించారు. కార్పొరేట్లకు భూములను దారాదత్తం చేయకుండా భూమిలేని దళితులకు, పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ అక్షరాస్యత పరంగా వెనుక బడిన పల్నాడు జిల్లాలో నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రతి మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేయడం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు, 100 గ్రామాలకు తాగునీరు అందుతుందని, ప్రభుత్వం సత్వరం ఈ ప్రాజెక్టు పనులను చేపట్టాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, జి.రవిబాబు, ఎస్.ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, నాయకులు పాల్గొన్నారు.

నేడు రాజధానిలో మంత్రి నారాయణ పర్యటన

ప్రజాశక్తి - తుళ్లూరు

పురపాలక,పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణ మంగళవారం రాజధాని అమరావతి లో పర్యటించనున్నారు.తుళ్లూరు మండలం అనంతవరం గ్రామంలో ఉదయం 8 గంటలకు రానున్నారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్ లభ్యత తదితర అంశాలపై మైనింగ్ శాఖ అధికారులతో చర్చిస్తారు.

చోరీ కేసుల్లో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి -రెంటచింతల

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో దొంగతనాలు చేసి గహ యజమానులను భయభ్రాంతులకు గురిచేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సిహెచ్. నాగార్జున తెలిపారు గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామానికి చెందిన అచ్చి చిన్న సైదారావు అన్నమయ్య జిల్లా రాజంపేటలోనూ పల్నాడు జిల్లా రెంట చింతలలో ఆదూరు ఇన్నారెడ్డి గృహంలో ఫిబ్రవరి 18న దొంగతనం చేసి నగదును వస్తువులను అపహరించాడు ఆటో నడుపు కుంటూ వీధుల్లో తిరగడం తాళాలు వేసిన గృహంలో చోరీకి పాల్పడటం నిందితుడి నైజం అన్నారు సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

పొన్నెకల్లులో సిఎం పర్యటన చిత్రమాలిక


నిరుపేద కుటుంబాలతో సిఎం చంద్రబాబు


స్కూటర్ మెకానిక్ షెడ్డు పరిశీలిస్తున్న సీఎం


మహిళతో మాట్లాడుతున్న సిఎం


పొన్నెకల్లు వాసులతో మాట్లాడుతున్న సిఎం


ఫోటో ఎగ్జిబీషన్ పరిశీలన


అంబేద్కర్ చిత్రాలను పరిశీలిస్తున్న సిఎం


సాంఘీక సంక్షేమ శాఖ హాస్టల్స్ నిర్మాణాల శంకుస్థాపన చేస్తున్న సిఎం


పి-4 మార్గదర్శి కె.కె. ప్రసాద్‌ను సన్మానిస్తున్న సిఎం



పి-4 సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

గాలి, వానతో కూలిన కూరగాయల తోట పందిళ్లు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో ఆదివారం సాయంత్రం భారీ గాలలు, ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. పలు గ్రామాల్లో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులొచ్చి వీచిన గాలితో నారా కోడూరు, కొత్తరెడ్డిపాలెం, గుండవరం, గొడవర్రు గ్రామాల పరిధిలోని దొండ, చిక్కుడు, సొరకాయ పందిళ్లు దాదాపు 30 ఎకరాలకుపైగా నేలకూలి దెబ్బతింది. దీన్ని కాపాడుకోవాలంటే అధిక ఖర్చు చేయాల్సి ఉంటుందని రైతులు చెబుతున్నారు. పందిళ్లను మళ్లీ నిలబెట్టాలంటే రూ.10-25 వేలు ఖర్చవుతుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా కొత్తరెడ్డిపాలెం, పాతరెడ్డిపాలెం గ్రామాల్లో తాటిచెట్టు విరిగి విద్యుత్ తీగలపై పడడంతో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.


నేలకొరిగిన కూరగాయల పందిళ్లు

వెంకట సుబ్బారావుకు అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన కవి, రచయిత అచ్చుల వెంకట సుబ్బారావుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు లభించగా అవార్డును ఈ నెల 13న గుంటూరు ఏసి కాలేజీలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రదానం చేశారు. ఉపాధ్యాయునిగా విద్యా రంగానికి, కవి, రచయితగా సాహిత్య రంగానికి సామాజిక కార్యకర్తగా గ్రామానికి చేసిన సేవలకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.


అవార్డు అందుకుంటున్న వెంకటసుబ్బారావు

ఇరువురు గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి : పట్టణంలో ఇరువురు గంజాయి విక్రేతలను టూ టౌన్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి నుంచి 1250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమా వేశంలో సిఐ రాముల నాయక్ వెల్లడించిన వివరాల ప్రకారం రహస్య సమాచారంతో ఆర్టీసీ బస్టాండ్ ఔట్ గేట్ సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద స్థితిలో ఉన్న నందివెలుగు గ్రామానికి చెందిన పఠాన్ మహబూబ్ సుభాని, గంజేరుపల్లి శ్రీవర్ధన్ అలియాస్ శ్రీహరిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితులు మద్యం, గంజాయి తాగడం వంటి దురల వాట్లకు బానిసలని, వారికి పొన్నూరుకు చెందిన షెక్ఆసిఫ్ పరిచయమై గంజాయి విక్రయించేవాడన్నారు. రెండు రోజుల కిందట కూడా షైక్ ఆసిఫ్ వద్ద గంజాయి కొను గోలు చేసి, 50 గ్రాముల పొట్లాలుగా చేసి, రూ 500 చొప్పున విక్రయించేందుకు వేచి ఉండగా పోలీసులకు పట్టుబడ్డారు. తెనాలి డిప్యూటీ తహసిల్దారు సమక్షంలో నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. గంజాయి విలువ రూ 12,500 ఉంటుందని తెలిపారు. డిఎస్పి బి జనార్ధన్‌రావు సీఐ, సిబ్బందిని అభినందించారు. సమావేశంలో ఎస్సై, ఎఎస్ఐపాల్గొన్నారు.



భూ పరిహారం పంపిణీలో జాప్యమెందుకు? : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రెంటచింతల

జాతీయ రహదారి 167 ఏడి నిర్మాణానికి సంబం ధించి రైతులు వద్ద నుంచి భూములను సేకరించి పరిహారం పంపిణీ లో జాప్యం ఎందుకు చేస్తున్నారని దీనివలన అక్కడక్కడ రహదారి నిర్మించలేక పోవడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నా యని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు సోమవారం జాతీయ రహదారిని పరిశీలించారు మిట్ట గుడిపాడు క్రాస్ రోడ్డు లో 23 సెంట్లు పరిహారం చెల్లించ లేదని, పాలువాయి జంక్షన్లో మూడు ఎకరాల 66 సెంట్లు భూమి నర్సరీలు ఉన్నాయని రహదారి నిర్మాణం పూర్తినప్పటికీ ఎన్.హెచ్ అధికారులకు మొరపెట్టుకోవాల్సి రావడం బాధాకరమన్నారు నష్టపరిహారాన్ని జెసి అకౌంట్‌కు జమ చేయిస్తుంటే అన్నదాతలకు డబ్బులు చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు సమస్యలను ఎంపీ లావు శ్రీకష్ణదేవ రాయలు దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ చూపేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచి మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి అనిమిరెడ్డి మాజీ ఎంపీపీ సొంటి రెడ్డి నాగమ్మ నర్సిరెడ్డి రామకష్ణ మూలి రాజారెడ్డి ఉన్నారు.


నివాళి అర్పిస్తున్న మంత్రి సవిత

అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

చేనేత శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని,మంత్రి సవిత అన్నారు. సోమవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి జయభేరి అపార్ట్మెంట్ క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత గాను,కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాటం చేశారని ఆమె తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ వెంకన్న, భవాని పాల్గొన్నారు.



గుండె చికిత్సలు విజయవంతం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులోని కిమ్స్-శిఖర హాస్పిటల్ అంతర్జాతీయ నిపుణుల సహకారంతో సంక్లిష్టమైన మూడుగుండె సంబంధిత చికిత్సలను విజయ వంతంగా నిర్వహించారు. జపాన్‌లోని టయోహాషి హార్ట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మావోటో హబారా, కిమ్స్-శిఖర హాస్పిటల్‌లోని కార్డియాక్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ నాగ శ్రీహరిత, డైరెక్టర్ ఆఫ్ కాథల్యాబ్ డాక్టర్ శివప్రసాద్ ఈ కేసులకు చికిత్స అందించారు. గతంలో బైపాస్ సర్జరీ చేయించుకున్న 70 ఏళ్ల మహిళా రోగికి ఎడమ ప్రధాన ధమని బ్లాక్ చేయబడింది. కిమ్స్ శిఖర డాక్టర్ల బందం సమస్యను తెలుసుకుని, అధునాతన ఇంట్రావాస్కులర్ ఇమేజింగ్‌ను ఉప యోగించింది. ప్రత్యేకమైన బెలూన్లు, స్టెంట్ల సహాయంతో విజయ వంతంగా రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించారు. మరో కేసులో అసాధారణ నాళాలలో దట్టమైన కాల్షియం నిక్షేపాలను గుర్తించి వాటిని సవరించారు. తీవ్రమైన డిఫ్యూజ్ డిసీజ్, బల హీనపరిచే ఛాతీ నొప్పితో బాధపడుతున్న మరో రోగికి సిఎబిజి సర్జరీ నిరాకరించబడింది. రోటాబ్లేషన్, అధునాతన ఇమేజింగ్-గైడెడ్ స్టెంటింగ్‌తో విజయవంతంగా చికిత్స అందించారు.


నివాళి అర్పిస్తున్న ఎంపి అయోధ్యరామిరెడ్డి, తదితరులు

మోదుగుల పాపిరెడ్డికి ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ సోషలిస్టు పార్టీ నాయకులు, న్యాయవాది మోదుగుల పాపిరెడ్డి సంస్మరణ కార్యక్రమం సోమవారం మహాత్మా గాంధీ ఇన్నర్ రింగురోడ్డులోని, రెడ్డిపాలెం వద్ద, తనుబుద్ది బసివిరెడ్డి నగర్, శ్రీరామధామంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు, అంబటి మురళి, మాజీ ఎంపీ జేడీ శీలం, మాజీ ఎంపీ వై. శివాజీ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఎంపీ కరణం బలరాం, నన్నపనేని రాజకుమారీ, డైమండ్‌బాబు, కోవెలమూడి రవీంద్రనాథ్ చౌదరి, భాష్యం రామకృష్ణ పాల్గొని పాపిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



'విడాకులు కావాలి' నాటికలో సన్నివేశం

రెండో రోజు కొనసాగిన నాటిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - యడ్లపాడు

కొండవీటి కళాపరిషత్ 26వ జాతీయస్థాయి నాటికల పోటీలు లింగారావుపాలెంలో ఆదివారం కొనసాగాయి. గుంటూరు సీఐడీ డీఎస్‌పి గోలి లక్ష్మయ్య జ్యోతి ప్రదీపనం చేయగా, ఎంపీటీసీ సభ్యులు తోకల వీరరాఘవయ్య నటరాజపూజతో రెండోరోజు పోటీలను ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో పరిషత్ అ్యధ్యక్షులు కట్టా శ్రీహరిరావు, ఉపా్యధ్యక్షులు తోకల సాంబశివరావు, నంబూరు వీరాంజనేయులు, కార్యదర్శి మండెపూడి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మల్నేని సీతారామాంజనేయులు, కనపర్తి శ్రీనివాసరావు, కోశాధికారులు కట్టా వీరాంజనేయులు, నంబూరు శివరామకష్ణ, నంబూరు ఉల్లయ్య, జరుగుల రామారావు ఉన్నారు. అనంతరం పోసాని సుబ్బారావుచౌదరి స్మారక వేదికపై 'మహాకవి కాళిదాసు కళాప్రాంగణాన మూడు చైతన్య కళారూపాల్ని ప్రదర్శించారు.



నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి, న్యాయవాదులు

అంబేద్కర్‌కు న్యాయవాదుల నివాళి

పజాశక్తి - వినుకొండ

వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రెసిడెంట్ మీసాల శ్రీనివాసరావు, సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం మహతి విచ్చేశారు. ఈ సంద్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ మహానుభావుడి డా.బీఆర్ అంబే ద్కర్‌ను భారత రాజ్యాంగ పితామహుడు అని స్వాతం త్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లడంలో బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషిం చాన్నారు. అంబేద్కర్ రాసిన 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' పుస్తకంలో ఆయన మధ్యప్రదేశ్, బీహార్ లను విభజిం చాలని సూచించారు. పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ మనదేశంలో కార్మిక చట్టాలకు సంబంధించి అనేక మార్పులు చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరావు, సెక్రటరీ పి. గౌస్‌మొహిద్దిన్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ పివీ రమణారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎన్ శేఖర్‌బాబు, ట్రెజరర్, వి శివ శంకర్ బాబు, సీనియర్ న్యాయవాదులు పీ జె లూకా, ఎన్ రామకోటేశ్వరరావు, పి సైదారావు, వై. శ్రీనివాసరావు, సి హెచ్ ఎల్ఎన్‌మూర్తి, ఎస్.కె.సిద్దయ్య, బి.శ్రీనివాసరావు, ఎం ఎలిషా బాబు, జూనియర్ న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.

అద్భుతమైన నైపుణ్యం కలిగిన వ్యక్తి అంబేద్కర్

ప్రజాశక్తి - వెల్దుర్తి

ప్రపంచంలోనే అద్భుతమైన నైపుణ్యం గల మహోన్నతమైన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.వెల్దుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు సోమవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. దాదాపు 18 గంటలు అహర్నిశలు కష్టపడి దాదాపు 60 డిగ్రీ పట్టాలు పొందిన గొప్ప విద్యావేత్త అంబేద్కర్ అని కొనియాడారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యలో రాణించాలని సూచించారు. హార్డ్ వర్క్ చేస్తేనే, జీవితాలు ఉన్నతంగా ఎదుగుతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై సమందర్ వలి, ఎంఈఓ అల్లి సురేష్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశదిశలను స్ఫూర్తి ప్రదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో జరిగిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడు కల్లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జి.వి. ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగానే రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శాలను ఆచరణలో పాటించడమే ఆయనకు నిజమైన నివాళి అని, అందరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ దస్తగిరి,బిజెపి నాయకుల లెనిన్, జనసేన నాయకులు నిస్శంకర శ్రీని వాసరావు, ఆయుబుఖాన్,పివి సురేష్ బాబు, పౌల్, దాసయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

ప్రజాశక్తి - మాచర్ల

సమాజంలో వున్న అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక పార్క్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావి, జాతీయవాదిగా చిరస్థాయికి ముద్ర వేసుకున్న అంబేద్కర్‌కు కులాలను ఆపాదించి, రాజకీయం చేయడం సబబుకాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టిడిపి నాయకులు కొమెరా దుర్గారావు, మాచర్ల వాసు, మదార్‌సాహెబ్, కజ్జంసైదయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి సభను నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి కెవిపి ఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతపల్లి నాగమల్లేశ్వరరావు పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని అంబవాడ దళితవాడలో జన్మించిన ఆయన చిన్నతనం నుండి అనేక ఇబ్బందులకు గురై వివక్ష తను అనుభవించి కష్ట నష్టాలను ఓర్చుకొని ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ పటాను పొందిన మహాను భావుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో దారా చిన్నారావు, ఏసుబాబు, రైతు సంఘం నాయకులు పఠాన్ సైదాఖాన్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న కెవిపిఎస్ నాయకులు



నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని పిలుట్ల రోడ్డులో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, ఆయన అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, అంటరానితనాన్ని నిర్మూలించడంలోనూ ఎంతో కృషి చేశారని కొనియాడారు. విభిన్న, కులాలు, మతాలు, భాషలు ఉన్న భారత దేశంలో బిజెపి కుతంత్రాలు చెల్లవని, భవిష్యత్తులో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకపోవడంలో, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంలోనూ లౌకికశక్తులన్నీ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ బాబు, బిక్షాలు మలవరపు రాఘవులు, కొమ్ము పుల్లయ్య, కనకయ్య, బిక్షం, కోటపేరయ్య, ప్రభాకరరావు, మీసాల రాజు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న సిఐ హైమారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా అవమానాలకు ఆయుధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని నరసరావుపేట 2వ పట్టణ సిఐ హైమారావు అన్నారు.సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని సందర్భంగా అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పి మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు.



నివాళి అర్పిస్తున్న సీపిఎం నాయకులు గద్దె చలమయ్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

భారత రాజ్యాంగ నిర్మాత, దళిత మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సీపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అంబేద్కరుకు నివాళులు అర్పించారు. స్థానిక బాలికొన్నత పాఠశాల వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమలో పట్టణ కార్యదర్శి ధరణికోట విమల పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

కెవిపిఎస్ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు సిపిఎం మండల



నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

కార్యదర్శి బి. సూరిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి అని అన్నారు. భారత రాజ్యాంగంలో దేశంలో ఉన్న అణగారిన వర్గాలు మైనార్టీవర్గాలకు వారి అభివృద్ధి కోసం అనేక చట్టాలు రూపొందిస్తే బిజెపి మతోన్మాద చట్టాలను పథకం ప్రకారం తొలగిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాం గాన్ని లౌకిక తత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని మతసామ్రాజ్యాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత యువతరం పైన ఉన్నది అన్న కార్యక్రమంలో ప్రసాదు రాజ్‌కుమార్ ఏషియా, పాములు, సిహెచ్‌బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ నాయకులు నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో, వనికుంట,ఉప్పరపాలెం గ్రామాల లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల లో ఎస్సీ సెల్ నాయకులు మీసాల ప్రసాద్ విద్యార్థుల సమక్షంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బందెల కన్నయ్య, స్వర్ణ ముసలయ్య, ఆలేటి ఎల్లయ్య,మాల మహానాడు గౌరవ అధ్యక్షులు పమిడిపల్లి ఇశ్రాయేలు,ఎస్సీ హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు నాయక్, ఎస్టీ హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేటలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షర్ల సంఘ కార్యాలయంలో సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు మానం సుబ్బారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ సిసి ఆదయ్య, జాయింట్ సెక్రటరీ పచ్చల నాగభూషణం, ట్రెజరర్ ఎం ఎస్ ఆర్ కె ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, పూజల హనుమంతరావు, దాసరి ఫ్రాన్సిస్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల రూరల్ మండలం, విజయపురి సౌత్ లోని రైట్ బ్యాంకులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ దక్షతను యావత్ భారత జాతి నమ్మి ఆచరించిందని ఆయన పేర్కొన్నారు.అసమానతలు లేని సమ సమాజం కోసం అహర్నిశలు పోరాడారని వివరించారు.

ప్రజాశక్తి - యడ్లపాడు



ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134 జయంతిని పురస్కరించుకుని యడ్లపాడు గ్రామంలో భారీ ర్యాలీ జరిగింది. గ్రామంలోని పైపల్లె(ఎస్సీకాలనీ)లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన భారీ విగ్రన్ని ప్రతిష్ఠించాలని కాలనీలోని 400 కుటుంబాలు తీర్మానించుకున్నాయి. సోమవారం తెనాలి ప్రాంతం నుంచి సుమారు రూ.3.50 లక్షల వెచ్చించి 14 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహాన్ని తీసుకువచ్చారు. ఎన్ఎస్ఎల్ నుంచి హైవే సర్వీసు మార్గం గుండా జగ్గాపురం రోడ్డు, తహసీల్దార్ కార్యాలయం మీదుగా కాలనీకు చేరుకున్నారు. ర్యాలీని నిర్వ హించారు. త్వరలో కాలనీలో అంబేడ్కర్ విగ్రహాన్ని అట్టహాసంగా ఆవిష్కరణ చేయనున్నట్లు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



ప్రజాశక్తి - తెనాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ బి.శేషన్న, అసిస్టెంట్ కమీషనర్ వి లక్ష్మిపతి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె. సాంబశివరావు, రెవిన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, మునిసిపల్ ఆఫీస్ అవుట్ డోర్, ఇన్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

భారత రాజ్యాంగ నిర్మాత, అమరజీవి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్ళాలని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు చెప్పారు. సోమవారం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లోని ంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామారావు తన మూట్లాడుతూ అంబేద్కర్ తన నిజ జీవితంలో కులవివక్షత, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారని అన్నారు. ఆయన తన జీవితాంతం కులనిర్మూలన కోసం, అంటరాని తనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారన్నారు. సి.పి.ఎం.మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం.నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, పఠాన్ సలీం, షేక్ షమ్మి, మర్రి లక్ష్మి, అభి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు గారపాటి రమేష్, పఠాన్ సుభాని సాహెబ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతి సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, నాగ పోగు విజయరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి, నాస్తిక సమాజం నాయకులు ఎస్.కె లతీఫ్ సాహెబ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి నాగ పోగు విజయ రాజు, కంచర్ల జేమ్స్, కంచర్ల సాంబశివరావు, బత్తుల సంసోను, తురక సాంబయ్య, ఎన్ సురేంద్ర, సందీప్, బుస్సా హరీష్, తదితరులుపాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

కెవిపిఎస్ ఆధ్వర్యంలో గుండి మెడ గ్రామంలో అంబేద్కర్ జయంతి జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి కెవిపిఎస్ మండల నాయకులు నాగ పోగు విజయరాజు పూలమాల వేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కెవిపిఎస్ మండల నాయకులు కంచర్ల సాంబశివరావు, కంచర్ల జేమ్స్, నాస్తిక సమాజం నాయకులు ఎస్కే లతీఫ్ తదితరులు పాల్గన్నారు.



ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లి దళితవాడలోని టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో బిరుదుగడ్డ రమేష్, దాసిట్టి అరుణ, కొలంటి మహేష్, పసుపులేటి అశోక్, కొవ్వూరి సురేష్, తోటకూర ప్రవీణ్, గడ్డం మురళీకఅష్ణ, కొలంటి మాణిక్యరావు, మారు మాక రాజేష్, తప్పట్ల రాజు, కొమ్మోజి కృష్ణ బాబు, మారు మాక నాగరాజు, మెరుగుమాల నాగేశ్వరరావు, నల్లపు రమేష్, కాలే కనకరాజు, కొలంటి వినోద్, కుంచనపల్లి గ్రామ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి



పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో, బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. వైసీపీ మంగ ళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డి.వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పూలమాలవేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కే శివరాం బాబాజీ, టీ కిరణ్, యు శ్రీనివాసరావు, కే ధనుంజయరావు, దాన గౌడ్ తదితరులు పాల్గన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ ఎంటిఎంసీ అధ్యక్షులు ఎం మారుతీ రావు, సీనియర్ నాయకులు టీ కొండలరావు, సిహెచ్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం, వీఆర్ఏల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

టిడిపి ఆధ్వర్యంలో

మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనార్ బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు, రాష్ట్ర పద్మశాలీయ సాధికార సమితి కార్యవర్గ సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల



స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి. బాలరాజు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జెట్టి బాలరాజు ఎన్ యోగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసరావుచ వైబ్రేశ్వరరావు, ఎం. నాగమల్లేశ్వరరావు, బి.చిరంజీవి, పాములు, అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు నివాళు లర్పించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెంట్ చంద్రమోహన్, ఈ ఓ పి ఆర్ డి జవహర్ లాల్ నెహ్రూ, ఎంపీపీ షేక్ జబీన్, టిడిపి మండల అధ్యక్షులు కేసమనేని శ్రీ అనిత, ఉందాం ఝాన్సీ, గద్దె శ్రీనివాస్, ఎన్.రవి నాయుడు, బాబురావు, కాక బాబు రవి యాదవ్ చంటి నక్క చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి -తుళ్లూరు

రాజధాని అమరావతి గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తుళ్లూరు, పెదపరిమి, వెలగపూడి, మందడం, మల్కాపురం, నేలపాడు తదితర గ్రామాల్లో వేడుకలు జరిగాయి. యువకులు, కార్మికులు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నివాళులు అర్పించిన పారిశుధ్య కార్మికులు..

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎస్సి కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి, పారిశుధ్య కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాజధాని డివిజన్ కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్, పారిశుధ్య కార్మిక సంఘం నాయకురాలు సుఖవేణి, పి.చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర



ప్రస్తుత పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవటం అందరి బాధ్యత అని సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు, కొల్లిపరలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచి పిల్లి రాధిక, జడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి, సిపిఎం మండల నాయకులు కోటా చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యురాలు ఝాన్సీ, మంద్రు రాజు పిల్లి గంగాధరరావు అంబేద్కర్ యువజన సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఏవో ప్రతాపరెడ్డి పిఓపిఆర్డి భార్గవ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం



సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, సిహెచ్ రామారావు, ఇబ్రహీం, సామ్యూల్, వెంకటేశ్వరమ్మ, ఏసు తదితరులు పాల్గొన్నారు. పొనుగుపాడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, రమేష్, రత్న రాజు, ఇసాకు, రాజశేఖర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అసోసి యేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్, సెక్రెటరీ హరిదాసు గౌరీశంకర్, ఉపాధ్యక్షులు అన్నం పిన్నారావు, హై కోర్ట్ న్యాయవాది పెరికల డానియల్, న్యాయ వాదులు దాసరి శ్రీధర్, ఎం.శ్రీనివాస రావు, గాజులవర్తి ప్రభాకరరావు, కొమ్ము అబ్రహం లింకన్, గోన పుణ్యవతి, పిల్లి సుధాకర్, మహేష్, అబ్దుల్ ఆరిఫ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలోని వాడవాడలా అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీహెచ్. శ్రీనివాస్ రావు, పరిపాలనాధికారి, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి మతోన్మాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం సిపిఎం పట్టణ కమిటీ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం పట్టణ నాయకులు ఎం చలపతిరావు, కెవిపిఎస్ నాయకులు ఎస్ కోటేశ్వరరావు, ఈ విజయలక్ష్మి, ఈ కాటమరాజు, బి స్వామినాథ్, గోలి దుర్గాప్రసాద్, ఎయిమ్స్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే బుజ్జి బాబు, కే రాజమోహన్, ఏ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధనలో కలిసి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు

డాక్టర్ కె.వి.ఎస్.సాయి ప్రసాద్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ప్రాంత ప్రజలకు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి కావాలని గత పది సంవత్సరాలుగా ప్రజా ఆరోగ్య వేదిక, వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి సమగ్ర సాధన కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు శాంతియుతంగా జరిగాయి. పది సంవత్సరాలు కలిసి వచ్చిన వారందరికీ ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, వంద పడకల సమగ్ర ప్రభుత్వాసుపత్రి సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ సోమవారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కలను నిజం చేసిన మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు కఅతజ్ఞతలు తెలియజేశారు. వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులందరికీ, వివిధ సామాజిక కార్యకర్తలకు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ పురస్కారాలు

ప్రజాశక్తి - తెనాలి రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కఅషి చేసిన వారికి అంబేద్కర్ పురస్కారాలను అందజేశారు. స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్లో కనపర్తి బాబు సభాధ్యక్షతన ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గన్నారు. పురస్కారాలు అందుకున్న వారిలో సీనియర్ పాత్రికేయులు బి ఎల్ నారాయణ, ప్రముఖ శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆలపాటి కఅష్ణ సందీప్, సామాజిక కార్యకర్త కఠెవరపు దేవయ్య, గల్లా జ్ఞాన శేఖర్, కనపర్తి రత్నాకర్, ఆళ్ళమూడి ప్రభాకర్, వెంకటసుబ్బయ్య, బండికళ్ళ సతీష్, ఆరాధ్యుల కన్నా, జెట్టి శ్రీరామ కఅష్ణ ప్రసాద్, షేక్ సాధిక్, షేక్ సుభాని ఉన్నారు. పురస్కార గ్రహీతలను శివకుమార్ అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చైర్మన్ తాడి బోయిన రాధిక, డాక్టర్ గర్నెపూడి హేమీమ, జంగం శ్యామ్, ఇరిగేషన్ కార్యాలయ సూపరింటెండెంట్ అనిల్, మార్తా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ యనమల ఈశ్వర్, బి శ్రీనివాసరావు, డి శంకర్, ప్రసాదం సురేష్, ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్‌పి, అధికారులు



సత్తెనపల్లిలో...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎస్.శ్రీధర్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్.పి కె.శ్రీనివాసరావు అగ్నిమాపక శాఖ వారోత్సవాల గోడ ప్రతులను ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఎస్.పి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుండి 20 వ తేదీ వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. 15న బస్టాండ్, రైల్వేస్టేషన్, సినిమా హాల్స్ బహిరంగ ప్రదేశాలలో, 16న గృహ సముదాయాలలో, 17న ఎల్పీజీ గోడౌన్స్, పెట్రోల్ బంక్ వద్ద 18న ఆసుపత్రుల్లో ఫస్ట్ ఎయిడ్ గురించి, 19న పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఇలా మొత్తం రోజుల పాటు ప్రజలకు అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నరసరావుపేట డిఎస్‌పి కె.నాగేశ్వరరావు, నరసరావుపేట అగ్నిమాపక కేంద్ర అధికారి ఎం.వి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో గల అగ్నిమాపక కార్యాలయంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించినట్లు పిడుగురాళ్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక అమరవీరులకు నివాళు లర్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరించారు. ప్రజల్లో అగ్నిమాపక వారోత్సవాలు గురించి అగ్ని ప్రమాద సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. కార్య క్రమంలో పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోమేనేజర్ కోటేశ్వ రావునాయక్ ఏఎమ్ఎఫ్ రాజాప్రముఖ వైద్యులు వి.శ్రీనివాస రావు మూర్తి వై. సాంబశివరావు స్కాలసుద్య సంస్థలు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అగ్ని ప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలతో వాటిని అరికట్టవచ్చని సత్తెనపల్లి అగ్నిమాపక అధికారి ఎంవి సుబ్బారావు అన్నారు. సోమవారం పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్ని ప్రమాదంలో మతి చెందిన ఆ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ 1994లో బొంబాయి షిప్ యార్డులో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందిని స్మరించుకుంటూ ఏటా ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరపత్రాన్ని ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ లీడింగ్ ఫైర్‌మాన్లు ఆలా శ్రీని వాసరావు ఎస్కె గౌస్, స్టేషన్ సిబ్బంది ఫైర్ వాలంటీర్లు పాల్గొన్నారు.



వినుకొండలో...

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మొదటి రోజైన ఈరోజు వినుకొండ అగ్నిమాపక కేంద్రమునకు పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్. శ్రీధర్, విచ్చేసి బ్రోచర్ అండ్ పాంప్లెట్స్ ఆవిష్కరించారు అగ్నిమాపక అమరవీరులకు గౌరవ వందనం చేయడం జరిగింది. ఫైర్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో పల్నాడు జిల్లా డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ మన పల్నాడు జిల్లాలోని వినుకొండ అగ్నిమాపక కేంద్రం ఎక్కువ గ్రామాలు కవర్ చేస్తుందని అందులో భాగంగా అగ్నిమాపక వారోత్సవాలను వినుకొండ నుంచి ప్రారంభిస్తున్నట్టు ఆయన అన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి బి. నాగేశ్వర రావు, లీడింగ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్ మరియు ఆపరేటర్స్ ఎస్వీ. రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్ మాన్స్ ఎస్ .కేశవ బాబు, జి. ప్రభాకర్ రెడ్డి, ఎం. కోటేశ్వరరావు, ఎస్.కె .మస్తాన్, ఎం. మల్లికార్జునరావు, హెూంగార్డ్స్ జి. రామ కృష్ణా రావు, పి. భాష ఖాన్, ఎం. శ్రీను, ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు చుటుపక్కల ప్రజలు వారోత్సవాలలో పాల్గొనడం జరిగింది

ప్రజాశక్తి - మాచర్ల :

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలనే విషయాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగియుండాలని ఫైర్ ఆఫీసర్ సునీల్ కుమార్ అన్నారు. మాచర్ల అగ్నిమాపక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈనెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతున్నట్లు ఫైర్ ఆఫీసర్ సునీల్ కుమార్ వివరించారు. ప్రమాద నివారణలో అసువులు బాసిన అమరవీరుల దినోత్సవంగా ఏప్రిల్14న నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు నివారించేందుకు గృహ యజమానులు. ఆసుపత్రులు, స్కూల్స్, ఆపార్ట్మెంట్స్ వారు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం సంభవించినపుడు 101 సమాచార ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ ఉద్యో గులు అన్నవరపు వెంకటేశ్వర్లు, మార్టూరి లక్ష్మయ్య, వి శివ ప్రసాద్, కె. వెంకటేశ్వర్లు, అప్పలనాయుడు, బాలకృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

17న మాచర్ల చెన్నుడి రథోత్సవం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్



బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోన్న రథం

మాచర్ల శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈనెల 17 తేదీన రథోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో రథశాల నుండి రథాన్ని బయటకు తీసి రథోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. ఫైర్ ఇంజన్‌తో రథాన్ని సోమవారం కడిగి శుభ్రం చేశారు. రథోత్సవానికి రాష్ట్ర నలు మూలల నుండి భక్తులు తరలి వస్తారు. రథదాత కంచెనపల్లి వంశీయులు కలశాన్ని రథం పైభాగంలో ప్రతిష్ట చేస్తారు. చెన్నకేశవాలయం పూజారులు బలిహరణ, రథాంగ హోమం జరిపి, గర్భగుడిలోని స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయిం చి, రథం పైకి చేరుస్తారు. దిష్టికుంబం పోశాక, అర్చకులు, రథసారధి, రజక, నాయీ బ్రాహ్మణ, కుమ్మర, వడ్డెర, భట్టు రాజులు, మోతబోయిలు, రథబత్తులు, రథబోయలు సమన్వ యంతో రథాన్ని ముందుకు నడిపిస్తారు. కుల, మతాలకతీతంగా సాగే రథోత్సవంలో హిందు, క్రైస్తవ, ముస్లింలు పాల్గొని రథాన్ని లాగుతారు.



అవార్డు అందుకున్న ప్రిస్కిల్లా జయరాజ్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డు అందుకున్న ప్రిస్కిల్లా జయరాజ్

ప్రజాశక్తి - వినుకొండ

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశలో భాగంగా ఉపాధ్యాయ వృత్తిలో గత 30 సంవత్సరాలుగా కృషి చేస్తున్న పట్టణం లోని జీనియస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ పి. ప్రసిల్లా జయరాజు ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డును అందుకోవడం జరిగింది. ఈ పుర స్కారం ఆదివారం గుంటూరు ఏసీ కళాశాల ఫంక్షన్ హాల్‌లో "సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ విద్యా శాఖ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కె. లక్ష్మణ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

రాత్రి వేళల్లో ఆటోలు నడిపే వారు ప్రత్యేక అనుమతులు పొందాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం వినుకొండ రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సోమవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై ట్రాఫిక్ సిఐ సిహెచ్. లోకనాథం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి వాహన దారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తద్వారా ప్రమాదాల నివారణకు తమ వంతు బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. రాత్రి వేళల్లో ఆటోలు నడిపే డ్రైవర్లు సంబంధిత అధికారుల అను మతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ వాడు తూ, మద్యం సేవించి వాహనాలు నడపడం తగదన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ప్రయాణికుల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ వేణు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంలో అభివృద్ధి పరుగులు పెట్టిస్తా

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యాటక ప్రాంతమైన నాగార్జునసాగర్, విజయపురి సౌత్‌లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. విజయపురిసౌత్‌లో సోమవారం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే సాగర్ కాలనీ అభివద్ధి కి 5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. 25 కోట్ల నిధులు నాగార్జునసాగర్ పర్యాటక శాఖ అభివద్ధి కోసం మంజూరైనట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో సాగర్‌ను పంచాయతీ చేస్తానని హామీ ఇచ్చానని అతి త్వరలో సాగర్ పంచా యితీగా ఏర్పాటు అవుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తానని, ఎన్నికల్లో హామీలను అమలు చేయలేక పోతే రాజకీయ నుంచి తప్పుకుంటానన్నారు. వైసిపి నాయకులు కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లితో పాటు ఆయన అనుచరులు మాచర్ల నియోజకవర్గాన్ని దోచుకు తిన్నారని మండిపడ్డారు. నియోజక వర్గంలో ప్రతి పేద వాడిని పార్టీతో సంబంధం లేకుండా ఆదుకుంటానని, రాజకీయ ముసుగులో అరాచ కాలకు పాల్పడే శక్తులను వదిలేది లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంగులూరి పుల్లయ్య, మండల అధ్య క్షుడు వీరాస్వామి యాదవ్, స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, బసివిరెడ్డి, శేరెడ్డి గోపిరెడ్డి, సత్తిబాబు, ఊరేమార్క్, గంటా ధనుంజయరావు, రాహుల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాజ్యాంగంపై దాడిని ప్రజాబలంతో తిప్పికొట్టాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

నేడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగపై జరుగుతున్న దాడిని ప్రజా చైతన్యంతో తిప్పి కొట్టాలని సీపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. సోమవారం ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయలో వివిధ రాజకీయ పార్టీలు, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిం చిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రశాంగించారు. సభకు న్యాయవాది రౌండ్ టేబుల్ నిర్వాహకుడు జె. విజయ్‌కుమార్ అధ్యక్షత వహిం చారు. అనంతరం చలమయ్య మాట్లాడుతూ నేటి రాజకీయ వ్యవస్థలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ముప్పటి దాడి జరుగుతున్న పరిస్థితి చూస్తున్నాం..దీన్ని అదిగమించాలంటే ముందుగా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. అనం తరం పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక రంగాలలో సమానత్వం సాధించటమే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కల్పించిన హక్కుల న్నారు. జమిలి ఎన్నికలు నియోజక వర్గాల డి లిమిటేషన్‌తో రాజ్యాంగానికి , ప్రజలకు మరింత ప్రమాదం పొంచి ఉందని



మాట్లాడుతున్న గద్దె చలమయ్య

తెలిపారు. భారత రాజ్యాంగ స్వరూపాన్ని మార్చే సత్తా ఎవరికి లేనప్పటికీ నిండుకుండకు చిల్లు పెట్టినట్లు ఈ పాలకులు వ్యవహరిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమలో సీపిఎం పట్టణ, మండల కార్యదర్శులు పి. మహేష్ , డి. విమల, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి. జ్ఞాన్‌రాజ్ పాల్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్, సీనియర్ న్యాయవాది సయ్యద్ అబ్దుల్ రహీం , ఎ వెంకటేశ్వర్లు, సూరే వీరయ్య, ఎం ఏడుకొండలు, ఎఐటియుసి డివిజన్ కార్యదర్శి కె శ్రీనివాస్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న విఆర్ఏలు

అంబేద్కర్ విగ్రహానికి విఆర్ఎలు వినతిపత్రం

ప్రజాశక్తి-సత్తెనపల్లి:

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సత్తెనపల్లి మండల గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏ) డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సందర్భం గా వీఆర్ఏలు తాము ఎదుర్కొంటున్న సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి సమర్పించారు. ఈ కార్యక్రమం సత్తెనపల్లి మండల అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి మునాఫ్ అధ్యక్షతన వినతిపత్రం అంబే ద్కర్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సత్తెనపల్లి మండల అధ్యక్షులు రవి మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా వీఆర్ఏలు శ్రమ దోపిడీకి గురవు తున్నారని, జీతం బెత్తెడు బండ చాకిరీ చేస్తున్నారని, వీఆర్ఏలతో అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని తెలి పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కారం కాలే దన్నారు. దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడిచి మా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ, అంబేద్కర్ సాక్షిగా ప్రభు త్వానికి కనువిప్పు కలగాలని వినతిపత్రం అందించామని తెలిపారు. కార్యక్రమంలో సత్తెనపల్లి మండల వీఆర్ఏలు రాజు, దేశపతి, బ్రహ్మయ్య, మురళి పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధరలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి - పెదనందిపాడు

రైరులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు చెప్పారు. సోమవారం సీపీఎం పెదనందిపాడు మండల సర్వసభ్య సమావేశం లో రామారావు పాల్గని మాట్లాడారు. సమావేశానికి సి.పి.ఎం.సీనియర్ నాయకులు జంపని రామారావు అధ్యక్షత వహించారు. రైతులు అనేక వ్యయప్రయాసలకోర్చి మిర్చి పంట పండించారని, యకరాకు రెండు లక్షలు పెట్టుబడి పెట్టారని,కాని ఈ సంవత్సరం క్వింటాల్ 8 నుండి 9 వేలు కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని , గతంలో 18 వేలు కు అమ్ముకున్న రైతులు ఈ సంవత్సరం ధరలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొగాకు పంట



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు

విస్తీర్ణం పెరిగిందని ధర తగ్గిందని, ప్రస్తుతం కంది, పెసర, మొక్కజొన్న, శనగ, మినప పంటలు వస్తున్నాయని వాటికి కూడా కనీస మద్దతు ధర లేక రైతులు నష్ట పోతున్నారని , తక్షణమే ప్రభుత్వం రైరులను ఆదుకోవాలని కోరారు. సి.పి.ఎం.మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విధ్యుత్ బిల్లులను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలని కోరారు.గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని , నల్లమడ ఆధునీకరణకు నిధులు కేటాయించాలని, పంట కాల్వలలో తూటుకాడ , గుర్రపు డెక్క తొలగించి పూడిక తీయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, మర్రి లక్ష్మి, షేక్ షమ్మి, కొరివి విజయలక్ష్మి, నల్లపనేని రాజేంద్ర పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు రేపు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ అభ్యర్థులకు ఈనెల 16వ తేదీన స్థాక బ్రాడీపేటలోని శ్రీ మాజేటి గురవయ్య డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో -దయం 10 గంటల నుండి ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ర్వహిస్తున్నట్లు ఆదిత్య కాంపిటీషన్స్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కె ప్రణయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవగాహన సదస్సుక ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఇతర ఫ్యాకల్టీ అధ్యాపకులు అవగాహన కల్పిస్తారని చెప్పారు. సదస్సు కచ్చితంగా సమయానికి ప్రారంభమవుతుందని, కావున అభ్యర్థుల సమావేశ మందిరానికి ఒక గంట ముందే హాజరుకావాలని, హాజరయ్యే ప్రతి అభ్యర్థికి సైకాలజీ పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు 9849003166, 91105888 64 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సమాజ సేవే ధ్యేయంగా...

ప్రజాశక్తి - చేబ్రోలు



మీ కోసం మేమున్నం అంటూ... అనేక సేవా కార్యక్రమాలు సమాజానికి అందిస్తున్న మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం పొన్నూరు పట్టణంలో నిర్వహించారు . గుంటూరు జిల్లా చేబ్రోలు గ్రామానికి చెందిన షేక్ సిమ్రాన్ పుట్టినరోజు సందర్భంగా పొన్నూరు లోని ఓవర్ బ్రిడ్జి పైన ఉంటున్న పేదవారికి అలానే పట్టణం లోని పలు ప్రదేశాలలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని సంస్థఅధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ తెలిపారు. సందర్భముగా ఉమా శంకర్ మాట్లాడుతూ షేక్ సిమ్రాన్ పుట్టినరోజు కార్యక్రమాన్ని మా సంస్థ ద్వారా నిరాశయులకు అన్నదాన కార్యక్రమం చేయటం చాలా సంతోషమని అన్నారు. ఇలాంటిఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారి కుటుంబ సభ్యులు షేక్ నజీర్ మరియు తన్నీరు రవికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలు చేసి తోటి వారికి సహాయం చేయగలరని కోరారు. మేము చేసే కార్యక్రమాల్లో మీరు పాల్గొని మీ వంతు సహాయం అందిస్తారని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ట్రెజరరీ చిలకపాటి సింహాద్రి , ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గన్నారు అన్నదానం రక్తదానం చేయాలని అనుకున్న వాళ్లు సంప్రదించండి 8333089722.

శీతల పానియాలు పంపిణీ

ప్రజాశక్తి- తాడేపల్లి



మట్టల ఆదివారం, మరియు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సోమవారం బాల బాలికలు తాడేపల్లి ఒకటో వార్డునుండి ముగ్గు రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఎండ వేడిమి దఅష్టిలో పెట్టుకొని కఅష్ణుడి గుడి వద్ద గలఓసీ ఫ్యాన్సీ స్టోర్స్ యజమాని కఅష్ణ బాలికలకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. బలబాలికలు ఆయనకు కఅతజ్ఞతలు తెలియజేశారు.

సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్‌కి క్లాప్ ఆటో డ్రైవర్స్ వినతి

ప్రజాశక్తి - మంగళగిరి



క్లాప్ ఆటో డ్రైవర్స్ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత వారం రోజులుగా క్లాప్ ఆటో డ్రైవర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల కు కు గత రెండు నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదు. 16 నెలలుగా పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించడం లేదని విన్నవించారు. కనీస వేతనం 24 500 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 12500 మాత్రమే ఇస్తున్నారని విన్నవించారు. ఈ సమస్యల పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని విన్నవించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కూడా పట్టించుకోవడంలేదని విన్నవించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఎం యోహాన్, జై శ్రీకాంత్, వేణు, ఆర్ కఅష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకఅష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, వివిధ ప్రజా సఘాల నాయకులు పాల్గొన్నారు.

12న మంగళగిరిలో బుద్ధ పూర్ణిమ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న బుద్ధ పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సోమవారం మంగళగిరి గౌతమబుద్ధ రోడ్డు లోని రాయల్ బాంటిక్స్ ఫంక్షన్ హాల్లో మానవతావేదిక కన్వీనర్ గోలి మధు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించింది.సమావేశంలో ఆహ్వాన కమిటీ ని ఎన్నుకున్నారు. మే 12వ తేదీన మంగళగిరిలో బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం 25వ బుద్ధ పూర్ణిమ రజితోత్సవ వేడుకల ఆహ్వాన కమిటీ గౌరవ అధ్యక్షులు గా గౌరవనీయులు నన్నపనేని నాగేశ్వరరావు, అధ్యక్షులుగా గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆహ్వానకమిటీ సభ్యులుగా శ్రీ రేఖా కఅష్ణార్జునరావు, గోలి మధు, పామర్తి రవి, పొట్లబత్తుని లక్ష్మణరావు, మంచా విజయ మోహన రావు, ఆకురాతి శంకర్రావు, కంచర్ల కాశయ్య, రేఖా నరేష్ బాబు, అల్లక



సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయ రావు

తాతారావు, సందుపట్ల భూపతి, జన్నాదుల నాగమల్లేశ్వరరావు,చిలక శ్రీధర్, షేక్ యూసఫ్, రేఖా సామ్రాజ్యం, గోలి సౌమ్య, దాసరి స్వరాజ్య లక్ష్మీ, రేకా నర్మద, తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్లు, అందె వెంకటేశ్వరరావు, షేక్ చాన్ బాషా, ముక్కేర వసంత కుమార్ తదితరులను ఆహ్వాన కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

తాత బకాయి ఇప్పించాలని దీక్ష శిబిరంలో మనవరాలు



ప్రజాశక్తి- తాడేపల్లి

మా తాత సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు తుపాకుల నాగేశ్వరరావు చట్టప్రకారం రావాల్సింది నష్టపరిహారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు జోక్యం చేసుకొని ఇప్పించాలని ఆయన మనవరాలు, చిన్నా రి చరిత్ర శ్రీ ఆద్య సోమవారం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్ష శిబిరంలో దీక్షపరులతో పాటు కూర్చున్నారు. తమకు న్యాయంగా రావాల్సిన బకాయిల కోసం సిమెంట్

132వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు సోమవారం నాటికి 132 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో వై రమాదేవి, టి దుర్గా భవాని, శారద, ఈ సారమ్మ, యు రమణ కూర్చు న్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, బి అంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని కార్మికుల సమస్య ను పరిష్కరించాలని కోరారు. న్యాయమైన, చట్టబద్ధ మైన ఎ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించి కార్మికవర్గం మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, వై యహోశోవ, ఎస్కే కాశి, ఎన్ సుబ్బా రావు, టి నాగేశ్వరరావు, ఆర్ ఇశ్రాయేలు, గురవయ్య, వై సాంబయ్య, వి లక్ష్మి, డి బేబమ్మ, డి సువర్చలాదేవి, ఎస్ కే ఇమాంబి తదితరులు పాల్గొన్నారు.



మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తెనాలి

ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం 7వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి వల్లభాపురం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక చెంచుపేటలో సోమవారం మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వఅత్తిదారులు, కార్మికులు, ఉద్యోగులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఈనెల 20, 21 తేదీలలో ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి పట్టణంలో గొప్ప ర్యాలీ, విటిపిఎస్‌బి కాలనీ గ్రౌండ్లో మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చెరుకూరి బుచ్చిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ఫణిదపు కోటేశ్వరరావు, నెప్పల్లి వెంకటేశ్వరరావు, మక్కెన నాగమల్లేశ్వరరావు, బొప్పూడి చెంచయ్య, మామిడాల రమణయ్య, భీమవరపు చిన్న కొండయ్య, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అవసరం

ప్రజాశక్తి - దుగ్గిరాల

పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తుందని ఆరోగ్య శాఖ వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడి సెంటర్లో సోమవారం గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందిచండ%శీ% తో పాటు వాటి విలువలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సూపర్వైజర్ వంకధార సుబ్బారావు మరియు టిడిపి నాయకులు గద్దె వాసు అంగన్వాడీలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు రేపు అంతరాయం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కొప్పరావు కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద స్లూయిస్ వాల్వ్ మార్పు పనులు చేపట్టడం వలన ఈ నెల 16 తేదీలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని కమిషనర్ ఎస్ ఆలిం భాష సోమవారం తెలిపారు. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకుని, మునిసిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని సహకరించాలని తెలిపారు. అంతేకాకుండా, ప్రజల అవసరాలను దఅష్టిలో ఉంచుకుని ఈనెల 17వ తేదీ నుండి మళ్లీ సాధారణంగా నీటి సరఫరా కొనసాగుతుందని తెలిపారు.

స్వర్ణ కుమారికి సత్కారం

ప్రజాశ క్తి - తాడేపల్లి



ఇటీవల మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన ఉండవల్లికి చెందిన వల్లభాపురం స్వర్ణకుమారికి సోమ వారం పలువురు టిడిపి నాయకులు ఆమె నివాసంలో కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొల్లి శేషు, డి జ్యోతి బస్సు, బి కఅష్ణకుమారి, జి శ్రీనివాసరావు, జి బస్విరెడ్డి, టి సాంబశివ రావు, జన్న శ్రీనివాసరావు , వి మంజుష, రాయపూడి కిరణ్ తదితరులు పాల్గన్నారు.



స్కేటింగ్ పోటీల్లో హాశిష్‌కు సిల్వర్ మెడల్

ప్రజాశక్తి- తాడేపల్లి

పంజాబ్ రాష్ట్రంలోని మొహాలి ప్రాంతంలో రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 17 వరకు జరుగుతున్న సెకండ్ ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్- 2025 పోటీలలో ఆదివారం తాడేపల్లి డోలాస్ నగర్ కు చెందిన మెరుగుపాల హాశిష్ సిల్వర్, బ్రోంజ్ మెడల్స్ సాధించాడు. పోటీలలో ఐదు రాష్ట్రాలకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు పాల్గన్నారు. గుంటూరు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ నుంచి హాశిష్ పోటీలలో పాల్గని స్కెటింగ్ 12-15 సంవత్సరాల విభాగంలో ఇన్ లైన్ ఫ్రీ స్టైల్ ల స్సిల్వర్ మెడల్, సోలో డాన్స్ లో బ్రోంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా హాశిష్ ను టీమ్ ఇండియా కోచ్ పి. సత్యనారాయణ, రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి థామస్, నీలిమ, శ్రీకాంత్ రెడ్డి, హరిబాబు అభినందించారు.



కళ్లం ఇంజినీరింగ్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు శివారులోని కళ్లం ఇంజినీరింగ్ కాలేజీలో గత 14 సంవత్సరాలుగా ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి ఉత్తర్ణులై సమాజంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇంజినీరింగ్, డిప్లోమా, ఎంబిఎ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గని, భవిష్యత్‌లో తలపెట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. గత అనుభవాలను తోటి మిత్రులతో పంచుకున్నారు. అనంతరం 10 మందితో కూడిన కోర్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా సాయికుమార్, సెక్రెటరీగా హర్షకుమార్, ట్రెజరర్‌గా లాస్య, ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకరరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.బి రెడ్డి, కళాశాల ఉపాధి కల్పన విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్.మాధవరావు పాల్గన్నారు. కళాశాల ఉపాధ్యక్షుడు పి.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ప్రతిభ చాటిన పేదింటి విద్యా కుసుమాలు

నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి అవార్డులు అందుకోనున్న పల్నాడు కీర్తనలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



పమ్మి కీర్తన, జంగా కీర్తన...

ద్వితీయ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలలో ఏపి మోడల్ స్కూల్ విభాగంలో అత్యధిక ప్రతిభ చాటిన ఇరువురు ఏపి మోడల్ స్కూల్ విద్యార్థినిలు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే షైనింగ్ స్టార్ అవార్డులకు ఎంపికయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారిణి ఎం. నీలావతి దేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినుకొండ మండలం చీకటిగలపాలెం ఏపి మోడల్ స్కూల్ విద్యార్థిని పమ్మి కీర్తన ఎం.ఇ.సి లో 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించి ఏపి మోడల్ స్కూల్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. నకరికల్లు మండలం రూపెన గుంట ఏపి మోడల్ స్కూల్ విద్యార్థిని జంగా కీర్తన ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను 902 మార్కులు సాధించి పి.హెచ్ విభాగం నుండి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. కాగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుండి ఆయా గ్రూపులలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ విద్యార్థినిలకు అందజేయనున్న షైనింగ్ స్టార్ అవార్డులు పల్నాడు నుండి పమ్మి కీర్తన, జంగా కీర్తన లు అందుకోనున్నారు.

అసమానతలపై అంబేద్కర్ అలుపెరగని పోరాటం

ప్రజాశక్తి- గుంటూరు

సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా నగరంలోని పలు సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.



జెడ్పీలో అంబేద్కర్ జయంతి...

స్థానిక జెడ్పీ కార్యాలయంలో సోమవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అంబేద్కర్ చిత్రపటానికి పూమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని కొనియాడారు. మహిళలకు ఓటు హక్కు కల్పించటమే కాకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి అనేక చట్టాలు తెచ్చారన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరిల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కూచిపూడి మోహనరావు, టి.ఉషాదేవి, అకౌంట్స్ ఆఫీసర్ సామ్యూల్‌పాల్, సిబ్బంది పాల్గొన్నారు.




అంబేద్కర్‌కు నగర కమిషనర్ నివాళి..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలకు సమాజంలో గుర్తింపు, అభివఅద్ధికి విశేష కఅషి చేశారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తొలుత గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో విభాగాధిపతులు, కార్పొరేటర్లు, అధికారులతో అంబేద్కర్ చిత్రపటానికి, అనంతరం లాడ్జి సెంటర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



డిఇఒ కార్యాలయంలో..

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అధికారులు, సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ నిర్మలరాణి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనకు విశేష కృషి చేశాడని, ప్రపంచలోనే గొప్ప న్యాయవాది, ఆర్థికవేత్త, సంఘసంస్కర్త అని కొనియాడారు. ఉర్దూ డిఐ ఖాసిం మాట్లాడుతూ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.



యుటిఎఫ్ నాయకులు నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ దేశంలో విద్యారంగ అభివృద్ధిలో అంబేద్కర్ కృషి ఎంతో ఉందని, బడుగు, బలహీన వర్గాలకు విద్య ప్రాధాన్యతను చెప్పి చైతన్యం చేశారన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.వెంకటేశ్వర్లు, సిహెచ్.ఆదినారాయణ, బి.ప్రసాద్, ఎం.డి.షకీలాబేగం, ప్రభూజి, ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయితీరాజ్ అధికారులు నివాళి

స్థానిక జెడ్పీ ప్రాంగణంలోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పంచాయితీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్‌ఈ జి.బ్రహ్మయ్య, ఎపి పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.



డొక్కా మాణిక్యవరప్రసాద్ నివాళి..

లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనతోనే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో చావలి బాలస్వామి, అత్తోట జోసఫ్, గడ్డం ఎలీషా తదితరులు పాల్గొన్నారు.



బిసి సంక్షేమ సంఘం నివాళి...

అంబేద్కర్ జయంతి సందర్భంగా లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బిసి సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న గ్రహీతగా, అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమించి, ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించాడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు నిమ్మల శేషయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఐటిలో అంబేద్కర్ జయంతి



చేబ్రోలులోని ఆర్‌విఐటి కాలేజిలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు ఆర్.వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వి. కృష్ణయ్య, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.



అంబేద్కర్‌కు మున్సిపల్ కార్మికులు వినతి

మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, తదితర సమస్యలపై అంబేద్కర్ జయంతి సందర్భంగా ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) ఆద్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి, వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేయాలనే ఆలోచన మానుకోవాలని, రద్దు చేయాలనుకుంటే పర్మినెంట్ చేయటమే మార్గం అని అన్నారు. కార్మికులకు సంబంధించి ఇతర అనేక సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, నాయకులు కె.శివయ్య, కె.శౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ నివాళి..

స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎపిటిఎఫ్ -1938 నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుబ్బారావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వేళాంగిణిరాజు, కె.నరసింహారావు, నాయకులు జె.విజయానంద్, ఓ.నాగార్జున, ఎం.భాను, ఎం.వి.ప్రసాద్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కోర్టులో ప్రాంగణంలో..

జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయశాఖ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి నాగరాజు, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ తూబాటి శ్రీను, స్టేట్ జనరల్ సెక్రెటరీ పి.రాంగోపాల్, నగర అధ్యక్షులు లక్ష్మనాయక్, క్లాస్ 4 స్టేట్ ప్రెసిడెంట్ ఆర్.చంద్రశేఖర్ తదితరులు పాల్గని నివాళి అర్పించారు.

సమాజ చైతన్య సంఘం ఆధ్వర్యంలో..

సమాజ చైతన్య సంఘం ఆధ్వర్యంలో నల్లపాడు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు మాట్లాడుతూ పేదలు చదువుకోవటానికి కాలనీలో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.వెంకటరమణ, పి.సుబ్రహ్మణ్యం, జి.రత్నబాబు తదితరులు పాల్గన్నారు.



కన్న విద్యా సంస్థల్లో..

స్థానిక పాతగుంటూరులోని కన్న విద్యా సంస్థల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కన్న విద్యా సంస్థల అధినేత కన్న మాస్టారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి, ప్రపంచ మేధావిగా ఎదిగి, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అందరికీ ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన ఆధ్వర్యంలో..

స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలంయలో సోమవారం అంబేద్కర్ జయంతి నిర్వహించారు. విశ్రాంత ఇంజినీర్ ఎన్.సదాశివం, అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, పి.భావన్నారాయణ, బాలినేని శివరామకృష్ణ, కొత్త పూర్ణచంద్రరావు, భాస్కరరావు తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు.